


# కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 282 | ఆదివారం 09 నవంబర్ 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

## ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీ చేతుల్లోనే ఉంది : భట్టి విక్రమార్క



## మీకు 48 గంటల టైమ్ ఇస్తున్నా.. అధికారులకు బండి సంజయ్ హెచ్చరిక



## ఎన్నికల సంఘాన్ని బీజేపీ ప్రభావితం చేస్తోంది

టీపీసీసీ చీఫ్ తీవ్ర ఆరోపణలు



## నవంబర్ చివరి వారంలో ఢిల్లీలో భారీ ర్యాలీ

మీనాక్షి నటరాజన్



## ఉరేసుకుని పోలీస్ కానిస్టేబుల్ ఆత్మహత్య



## నాపై ప్రతిపక్షాల ఆరోపణలు పని చేయవు..

కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్



## రాష్ట్ర భవిష్యత్ కోసమే పోలవరం విస్తరణ

### మళ్లీ పాత పాట పాడిన ఏపీ సర్కారు



- వరద జలాలనే వాడుకుంటాం
- తెలంగాణ అభ్యంతరాలు బేఖాతర్
- ముంపును తేల్చేందుకు సంయుక్త కమిటీ
- పీపీఏ 17వ సమావేశంలో నిర్ణయం

**న్యూస్ డెస్క్, 08 నవంబర్ (కెరటం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అవసరాల కోసమే పోలవరం ప్రాజెక్టును విస్తరిస్తున్నామని, వరద జలాలను వినియోగించుకుంటామని ఆ రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆ మేరకు పాత వాదనలనే మరోసారి పోలవరం ప్రాజెక్టు అథారిటీ కి వినిపించింది. ట్రిబ్యునల్, టీఏసీ అనుమతులకు విరుద్ధంగా చేపడుతున్న పనులను సమర్థించుకుంది. హైదరాబాద్‌లోని కృష్ణా-గోదావరి భవన్‌లోని కార్యాలయంలో శుక్రవారం పీపీఏ 17వ సమావేశం జరిగింది. పీపీఏ సీఈవో, సీడబ్ల్యూసీ చైర్మన్ అతుల్‌జైన్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతి, ముంపు, రాష్ట్రాల అభ్యంతరాలు, కార్యాలయ తరలింపు వంటి అంశాలపై చర్చించారు. తెలంగాణ ఇరిగేషన్ శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా మాట్లాడుతూ.. టీఏసీకి విరుద్ధంగా ఏపీ పోలవరం ప్రాజెక్టు సామర్థ్యాలను ఇష్టారీతిన పెంచుకుంటూ పోతున్నదని అభ్యంతరం వ్యక్తం చేశారు.

## రోడ్డు పక్కన వేల సంఖ్యలో నాటు కోళ్లు..

### అందిన కాడికి పట్టుకెళ్లిన జనాలు



**న్యూస్ డెస్క్, 08 నవంబర్ (కెరటం న్యూస్):** నాన్ వెజ్ లవర్స్ ఎక్కువగా ఇష్టపడే వాటి జాబితాల్లో నాటుకోడి ముందు వరుసలో ఉంటుంది. నగరాలు, పట్టణాల్లో నాటు కోళ్లు దొరకడం చాలా అరుదు. ఒకవేళ దొరికినా.. వాటి ధర మటన్‌తో పోటీ పడుతుంటుంది. గ్రామాల్లోనే కిలో నాటుకోడి ధర సుమారు 500 రూపాయల వరకు ఉంది. ఒకప్పుడు ప్రతి ఇంట్లో కోళ్లు పెంచేవారు. కానీ ఇప్పుడు పక్కా ఇళ్లు కావడంతో చాలా మంది కోళ్ల పెంపకంపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. వ్యాపారస్తులు మాత్రమే షెడ్లలో కోళ్లను పెంచుతున్నారు. ఫలితంగా నాటు కోడి ధర కొండెక్కింది. దీంతో చాలా మంది నాటు కోడిని తినడమే మానేశారు. మరి అలాంటి వారికి నాటుకోళ్లు ఫ్రీగా దొరికితే ఊరుకుంటారా.. లేదు కదా. తాజాగా తెలంగాణలో ఇదే సీన్ కనిపించింది. హైవే పక్కన వేలాది నాటుకోళ్లు దర్శనం ఇచ్చాయి. ఇంకేముంది దీని గురించి తెలుసుకున్న జనాలు.. అక్కడకు వచ్చి అందినకాడికి కోళ్లను సంచుల్లో వేసుకుని పరుగులు తీశారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీపై

### కలెక్టర్ కీలక ప్రకటన



**న్యూస్ డెస్క్, 08 నవంబర్ (కెరటం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. దసరా పండుగ నుంచి ఈ చీరల పంపిణీపై అనేక వార్తలు వస్తున్నాయి. బతుకమ్మ పండుగకే చీరల పంపిణీ చేస్తామని ప్రకటించారు. అయితే అప్పుడు కేవలం కొన్ని ప్రాంతాల్లోనే ఈ చీరలను పంపిణీ చేశారు. చాలా మందికి చీరలు పంపిణీ చేయలేదు. ఈక్రమంలో మంత్రి సీతక్కతో సహా పలువురు అధికారులు కూడా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీపై అనేక పర్యాయాలు ప్రకటన చేశారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా చీరలు పంపిణీ చేస్తారని ప్రకటించారు. కానీ ఈసారి కూడా వాయిదా పడింది. ఈక్రమంలో తాజాగా రాజన్న సిరిసిల్లా కలెక్టర్ ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీపై కీలక ప్రకటన చేశారు.

రాజన్న సిరిసిల్లా జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్ ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులందరికీ పంపిణీ చేసేందుకు ఇందిరా మహిళా శక్తి చీరలు సిద్ధమవుతున్నాయని ఆమె ప్రకటించారు. ఈ చీరల ఉత్పత్తికి సంబంధించి వాటి పురోగతిని తెలుసుకునేందుకు రాష్ట్రంలోని 32 జిల్లాల నుంచి వచ్చిన జిల్లా సమాఖ్య అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో శుక్రవారం ఆమె సమావేశం అయ్యారు

ఈ సందర్భంగా గరిమా అగర్వాల్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన ఇందిరా మహిళా శక్తి చీరల పథకం వల్ల.. సిరిసిల్లలోని వేలాది మంది నేతన్నలకి చేతి నిండా ఉపాధి దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమం వల్ల వస్త్ర పరిశ్రమకు కూడా ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తేనే.. వారి కుటుంబంతో పాటు.. సమాజ అభివృద్ధి కూడా సాధ్యమన్నారు.

## మరో మహిళతో ప్రేమ

### 5 నెలల పసివాడిని చంపిన తల్లి



**న్యూస్ డెస్క్, 08 నవంబర్ (కెరటం న్యూస్):** సమాజంలో జరిగే కొన్ని నేరాలను చూస్తే.. మనిషిగా పుట్టడం కన్నా.. అడవిలో మానుగా పుడితే బాగుండు అనిపించక మానదు. అక్రమ సంబంధం కోసం కన్నబిడ్డలను, కట్టుకున్న వాడిని కడతేరుస్తున్న మహిళల గురించి నిత్యం వార్తలు చదువుతూనే ఉన్నాం. ఇప్పుడు అంతకు మించిన దారుణం ఒకటి వెలుగులోకి వచ్చింది. మరో మహిళతో ప్రేమలో పడి.. అనుచితం సంబంధం పెట్టుకున్న ఓ మహిళ కన్న ప్రేమను సైతం మర్చిపోయి రాక్షసిలా మారింది. పాలు తాగే 5 నెలల పసివాడిని అత్యంత దారుణంగా హతమార్చింది.

# ప్రతిష్టాత్మక జూబ్లీహిల్స్ ఉపఎన్నిక

# భారీ సీజ్ ఆపరేషన్

- డ్రగ్స్‌పై కట్టుదిట్టమైన నిఘా
- ఉల్లంఘనలపై కేసులు నమోదు
- అతి కఠిన నియంత్రణ వ్యవస్థ
- 11న పోలింగ్ - 14న కౌంటింగ్

**న్యూస్ డెస్క్, 08 నవంబర్ (కెరటం న్యూస్):** అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మారిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నిక నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలును అధికారులు పటిష్టంగా పర్యవేక్షిస్తున్నారు . డబ్బు, మద్యం, మాదక ద్రవ్యాలు అక్రమంగా పంపిణీ జరగకుండా ఉండేందుకు తనిఖీలను ముమ్మరం చేశారు. ఈ క్రమంలో భారీ స్థాయిలో నగదు, ఇతర వస్తువులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకు చేసిన తనిఖీల్లో ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమంగా తరలిస్తున్న పలు వస్తువులను ఏజెన్సీలు సీజ్ చేశాయి.

అధికారులు రూ. 3.3 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. 701 లీటర్ల మద్యం సీజ్ చేయబడింది. ఈ తనిఖీల్లో 2 కిలోలకు పైగా గంజాయి, 0.11 గ్రాముల ఎండీఎంఏ వంటి మాదక ద్రవ్యాలను కూడా పట్టుకున్నారు. వీటి విలువ రూ. 1 లక్షా 97 వేల 600 ఉంటుందని అధికారులు ప్రకటించారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించినందుకు నియోజకవర్గంలో ఇప్పటివరకు 24 కేసులు నమోదు చేశారు. ఈ కేసుల్లో 15 కేసులు ఎన్నికల సంబంధిత హింసకు, ఏడు కేసులు అనుమతి లేని సమావేశాలు లేదా ప్రసంగాలకు రెండు కేసులు ఓటర్లను ఆకర్షించడానికి నగదు, సరుకుల పంపిణీకి సంబంధించినవిగా గుర్తించారు.

పటిష్టమైన పర్యవేక్షణ కోసం 45 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు , 45 స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాల వాహనాలకు జీపీఎస్, పీటీజెడ్ కెమెరాలను అమర్చి, జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నుంచి 24 గంటలు పర్యవేక్షిస్తున్నారు.

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నవంబర్ 11న పోలింగ్, నవంబర్ 14న కౌంటింగ్ జరగనుంది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ , బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత , బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 2,08,561, మహిళలు 1,92,779, ఇతరులు 25 మంది ఉన్నారు. మొత్తం 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా.. వీటిలో 54 కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించి, ఆ ప్రాంతాలలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు.




## రాష్ట్రంలో రూ.60,799 కోట్లతో రోడ్ల నిర్మాణం

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**న్యూస్ డెస్క్, 08 నవంబర్ (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో రూ.60,799 కోట్లతో రహదారుల నిర్మాణం చేపడుతున్నామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ..

## మేడిగడ్డకు వెంటనే మరమ్మతులు చేయండి..

### ఎల్‌అండ్‌టీకి ఇరిగేషన్ శాఖ అల్టిమేటం



**న్యూస్ డెస్క్, 08 నవంబర్ (కెరటం న్యూస్):** హైదరాబాద్ మేడిగడ్డ బరాజ్‌కు వెంటనే మరమ్మతులు చేయాలని, లేకుంటే బ్లాక్ లిస్ట్‌లో చేర్చుతామని ఎల్‌అండ్‌టీ సంస్థకు రాష్ట్ర ఇరిగేషన్ శాఖ అల్టిమేటం జారీ చేసింది. మరమ్మతులపై వారంలోగా నిర్ణయం చెప్పాలని గడువు విధించింది. ఈ మేరకు ఎల్‌అండ్‌టీకి రామగుండం ఎస్‌ఈ 14 పేజీల లేఖ రాశారు. మేడిగడ్డ బరాజ్ మరమ్మతులు, రిహాబిలిటేషన్‌కు అవసరమైన అన్ని చర్యల్లో ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

కెరటం న్యూస్



# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీపై కలెక్టర్ కీలక ప్రకటన

**న్యూస్ డెస్క్, 08 నవంబర్ (కెరటం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. దసరా పండుగ నుంచి ఈ చీరల పంపిణీపై అనేక వార్తలు వస్తున్నాయి. బతుకమ్మ పండుగకే చీరల పంపిణీ చేస్తామని ప్రకటించారు. అయితే అప్పుడు కేవలం కొన్ని ప్రాంతాల్లోనే ఈ చీరలను పంపిణీ చేశారు. చాలా మందికి చీరలు పంపిణీ చేయలేదు. ఈక్రమంలో మంత్రి సీతక్కతో సహా పలువురు అధికారులు కూడా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీపై అనేక పర్యాయాలు ప్రకటన చేశారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా చీరలు పంపిణీ చేస్తారని ప్రకటించారు. కానీ ఈసారి కూడా వాయిదా పడింది. ఈక్రమంలో తాజాగా రాజన్న సిరిసిల్లా కలెక్టర్ ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీపై కీలక ప్రకటన చేశారు.

రాజన్న సిరిసిల్లా జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్ ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులందరికీ పంపిణీ చేసేందుకు ఇందిరా మహిళా శక్తి చీరలు సిద్ధమవుతున్నాయని ఆమె ప్రకటించారు. ఈ చీరల ఉత్పత్తికి సంబంధించి వాటి పురోగతిని తెలుసుకునేందుకు రాష్ట్రంలోని 32 జిల్లాల నుంచి వచ్చిన జిల్లా సమాఖ్య అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో శుక్రవారం ఆమె సమావేశం అయ్యారు ఈ సందర్భంగా గరిమా అగర్వాల్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన ఇందిరా మహిళా శక్తి చీరల పథకం వల్ల.. సిరిసిల్లలోని వేలాది మంది నేతన్నలకి చేతి నిండా ఉపాధి దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమం వల్ల వస్త్ర పరిశ్రమకు కూడా ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తేనే.. వారి కుటుంబంతో పాటు.. సమాజ అభివృద్ధి కూడా సాధ్యమన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం గట్టిగా నమ్ముతుందని.. అందుకే ప్రభుత్వం ప్రారంభించే ప్రతి పథకంలో మహిళలను భాగస్వాములను చేస్తోంది అని తెలిపారు.

అనంతరం గరిమా అగర్వాల్.. సిరిసిల్లలోని వెంకట్రావునగర్‌లో మరమగ్గాల యూనిట్, వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాంతో పాటు.. గీతానగర్‌లో ఉన్న ప్రాసెసింగ్ యూనిట్‌ను కూడా పరిశీలించారు. పలు జిల్లాల మహిళా సంఘాల సభ్యులతో కలిసి మరమగ్గాలపై ఉత్పత్తి అవుతున్న చీరల తయారీని పరిశీలించారు. వీటి ఉత్పత్తి పూర్తి కాగానే రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులకు ఈ చీరలను పంపిణీ చేస్తామని ప్రకటించారు.

# మరో మహిళతో ప్రేమ.. 5 నెలల పసివాడిని చంపిన తల్లి

తమిళనాడు కృష్ణగిరి జిల్లా హొసూర్‌లో ఈ దారుణం చోటు చేసుకుంది. ఇద్దరు స్వలింగ సంపర్కుల ప్రేమకలాపాలు.. ఐదు నెలల చిన్నారి ప్రాణం తీశాయి. పసివాడిని హత్య చేసింది కన్నతల్లే కావడం గమనార్హం. ఈకేసులో పోలీసులు ఇద్దరు మహిళలను అరెస్ట్ చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. కెలమంగళం సమీపంలోని చిన్నట్టి అనే గ్రామంలో సురేష్, భారతి అనే దంపతులు ఉండేవారు. వారికి ఆరు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.

వీరికి ముగ్గురు సంతానం ఉన్నారు. వీరిలో ఇద్దరు కుమార్తెలు కాగా.. మరొకరు ఐదు నెలల పసివాడు. అయితే 2 రోజుల క్రితం పసివాడు మృతి చెందాడు. చిన్నారికి పాలు ఇచ్చేటప్పుడు.. ఊపిరాడక చనిపోయాడని భారతి తన భర్తకు తెలిపింది. దీంతో పసివాడిది సహజ మరణమే అని భావించిన కుటుంబ సభ్యులు కన్నీటితో చిన్నారికి అంత్యక్రియలు నిర్వహించారు.

అయితే కొడుకు మరణం తర్వాత.. భారతి ప్రవర్తనలో వచ్చిన మార్పు చూసి.. ఆమె భర్త సురేష్‌కి అనుమానం వచ్చింది. దీంతో భారతి మొబైల్ చెక్ చేశాడు. అందులో ఉన్న ఫొటోలు చూసి ఒక్క సారిగా షాక్ అయ్యాడు. ఫొటోలను బట్టి తన భార్య భారతి స్వలింగ సంపర్కురాలని అతడికి అర్థం అయ్యింది. అలానే తన భార్య భారతి, సుమిత్ర అనే మహిళతో ప్రేమలో ఉందని.. ఇద్దరి మధ్య అనుచిత సంబంధం ఉందని తెలుసుకున్నాడు. దీంతో అతడికి తన కుమారుడి మృతిపై అనుమానాలు తలెత్తాయి. అలానే తన ప్రాణాలకు కూడా ముప్పు ఉందంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

పోలీసుల దర్యాప్తులో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. వారు తెలిపిన వివరాల ప్రకారం.. కొన్ని రోజుల క్రితం భారతి సురేష్‌తో గొడవ పెట్టుకుని.. తన పుట్టింటికి వెళ్లింది. అయితే కుటుంబ సభ్యులు సర్ది చెప్పడంతో.. సురేష్ ఆమెని తిరిగి ఇంటికి తీసుకువచ్చాడు. ఈక్రమంలో రెండు రోజుల క్రితం భర్త సురేష్, ఇతర కుటుంబ సభ్యులు పనికి బయటకు వెళ్లిన సమయంలో.. భారతి ఆ పసికందుకు ఊపిరాడకుండా చేసి చంపిందని వెల్లడైంది. పైగా సుమిత్ర ప్లాన్ ప్రకారమే భారతి తన కొడుకును హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం భారతి, సుమిత్రలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అలానే పసివాడి మృతదేహాన్ని వెలికి తీసి దర్యాప్తు చేయాలని భావిస్తున్న. ఈ ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది.

# ఇప్పటివరకు ఎక్కడ ముస్లింలను అవమానించలేదు.. కిషన్ రెడ్డి షాకింగ్ కామెంట్స్

**న్యూస్ డెస్క్, 08 నవంబర్ (కెరటం న్యూస్):** గ్రేటర్‌హైదరాబాద్‌లోజరిగిన అభివృద్ధిపై తాను బీఆర్ఎస్‌నేత కేసీఆర్, సీఎం రేవంత్ రెడ్డితో చర్చకు సిద్ధంగా ఉన్నానని స్థలం, సమయం వారే చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్?రెడ్డి సవాల్ విసిరారు. తన వద్ద నగరంలో ఎవరి పాలనలో అభివృద్ధి జరిగిందో తగిన ఆధారాలున్నాయని, వారికి చేతనైతే నా సవాల్‌ను స్వీకరించాలని పేర్కొన్నారు. శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ నేను ఏ ప్రాజెక్టును అడ్డుకున్నానో వారు చెప్పాలి , దీనిపై చర్చకు వారు సిద్ధమా అంటూ నిలదీశారు. ఎప్పుడు మత రాజకీయాలు చేయలేదు ఎక్కడ ముస్లింలను అవమానించలేదని స్పష్టం చేశారు. అన్ని పార్టీలు తిరిగిన రేవంత్ రెడ్డిలా తాను తిరగనని ఒక్కటే పార్టీలో ఉన్నాను, బీజేపీలో పుట్టాను, ఇక్కడే చివరి శ్వాస వరకు పని చేస్తానని చనిపోయినప్పుడు కాషాయం జెండానే కప్పుకుంటానని కుండబద్దలు కొట్టారు. కాంగ్రెస్ ఓడిపోతుందనే భయంతో ముఖ్యమంత్రి సోయి తప్పి మాట్లాడుతున్నాడని ప్రజల్లోకి వెళ్లేటప్పుడు తాను ఏమి చేశానో వివరించి, ఆ తర్వాత ప్రత్యర్థిని విమర్శిస్తూ ఓట్లు అడగాలి. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మీద ఒక్క మాట కూడా మాట్లాడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన హామీలు ఏమాత్రం ఉన్నాయో ఒక్క మాట మాట్లాడలేదన్నారు. కేవలం రెండు నెలల్లో ఒక్క హామీని కూడా అమలు చేయకుండా, ప్రత్యర్థిపై విమర్శలు మాత్రమే చేస్తున్నాడు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను మళ్లించే వ్యూహంలో భాగంగానే బీజేపీ, ప్రధాని మోడీపై తప్పుడు విమర్శలు చేస్తున్నాడని మండిపడ్డారు. బీజేపీ అంటే కిషన్ రెడ్డి అంటే ఏమిటో దేశ ప్రజలకు, తెలంగాణ ప్రజలకు తెలుసునని మాది కుటుంబ పార్టీ కాదన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే పార్టీ తమదని మోడీ నాయకత్వంలో ఒక్క చిన్న అవినీతి ఆరోపణ కూడా లేకుండా పనిచేస్తున్న పార్టీ బీజేపీ ఒకటే అన్నారు.గత ఎన్నికల్లో ఫేక్ వీడియోలు తయారు చేసి ప్రచారం చేసిన పార్టీ కాంగ్రెస్ , బీఆర్ఎస్ జూబ్లీహిల్స్‌లో కూడా అదే పరిస్థితి. లక్ష కోట్ల అవినీతి డబ్బులు కక్కిస్తానన్న రాహుల్ గాంధీ లక్ష రూపాయలను కూడా బయటకు తీయలేదని ఎద్దేవా చేశారు. ఢిల్లీ స్థాయిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఒప్పందం కుదిరిన మాట వాస్తవం కాదా, కేటీఆర్ సోషల్ మీడియాలో బీజేపీకి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ, కేజ్రీవాల్‌ను కలుపుకొని పోరాటం చేయాలన్నది నిజం కాదా మరి ఏ విధంగా బీజేపీకి, బీఆర్ఎస్‌కు సంబంధం అంటగడుతున్నారని నిలదీశారు. ఆరు గ్యారంటీల విషయంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైంది. ఆరు గ్యారంటీలు, 420 సబ్-గ్యారంటీలతో మోసం చేసిన పార్టీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి తేడా లేదన్నారు. కాంట్రాక్టుల దగ్గర, రియల్ ఎస్టేట్ పరిశ్రమల దగ్గర వేలాది రూపాయలు వసూలు చేసి బీహార్ ఎన్నికలకు ఆ డబ్బు పంపిస్తున్నారని ఆరోపించారు.రేవంత్, కేసీఆర్ తో పాటు మూడో బ్యాడ్ బ్రదర్ అసదుద్దీన్ ఓవైసీ ఉన్నాడని, కేసీఆర్, అసదుద్దీన్, సోనియా కుటుంబం తెలంగాణ పాలిట బ్యాడ్ బ్రదర్స్' గా తయారయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి మజ్లీస్ పార్టీతో తప్ప అన్ని పార్టీలలో పనిచేశాడు. ఆ అనుభవంతోనే అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని, పార్టీలు మార్చే బుద్ధి మాకు లేదు. మంత్రులు తమ శాఖలు మర్చి, పాలనను వదిలేసి, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో తిరుగుతూ డబ్బులు పంచుతున్నారు. అంగట్లో సరుకు కొన్నట్లుగా ఓట్లు కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు.

# ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీ చేతుల్లోనే ఉంది: భట్టి విక్రమార్క

**న్యూస్ డెస్క్, 08 నవంబర్ (కెరటం న్యూస్):** లౌకికవాద పునాదుల మీద కాంగ్రెస్ పార్టీ ఏర్పడిందని, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధిలోకి తీసుకురావడం కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర కేబినెట్ మొత్తం కట్టుబడి ఉందన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ఇవాళ క్రైస్తవ ప్రతినిధులు భట్టి విక్రమార్కతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన డిప్యూటీ సీఎం.. పేదరికంలో ఉన్న ప్రతి వ్యక్తి ఉన్నత స్థాయికి ఎదగడం కోసం.. వారిని ముందుకు నడిపించడం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని చెప్పారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణ సమాజ హితం కోసం ప్రజా ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని, ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందన్నారు. అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వాన్ని అరచేతుల్లో పెట్టుకుని కాపాడుకోవాల్సిన బాధ్యత, కర్తవ్యం మీ అందరిపై ఉందన్నారు.

# మీకు 48 గంటల టైమ్ ఇస్తున్నా.. అధికారులకు బండి సంజయ్ హెచ్చరిక

**న్యూస్ డెస్క్, 08 నవంబర్ (కెరటం న్యూస్):** రామగుండం మున్సిపాలిటీ పరిధిలోని గోదావరిఖనిలో దారిమైసమ్మ ఆలయాల కూల్చివేత రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. గోదావరిఖని నుంచి ఎన్టీపీసీ వరకు రోడ్డు వెంట ఉన్న 46 దారి మైసమ్మ ఆలయాలను అధికారులు తొలగించారు. బుధవారం రాత్రి ప్రారంభమైన ఆలయాల కూల్చివేతలు గురువారం తెల్లవారుజాము వరకు కొనసాగాయి. ఈ నేపథ్యంలోనే దారి మైసమ్మ ఆలయాల కూల్చివేతలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సీరియస్ అయ్యారు.

ఈ సందర్భంగా ఆయన శనివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 46 దారి మైసమ్మ ఆలయాలను అధికారులు ఎలా కూల్చేస్తారని ప్రశ్నించారు. అయితే, రోడ్డుకు అడ్డంగా ఉన్న మసీదులను ఎందుకు వదిలేశారని ధ్వజమెత్తారు. హిందూ ఆలయాలంటే అంత చులకనా.. ఎంత ధైర్యమని కామెంట్ చేశారు. అధికారులకు 48 గంటల టైమ్ ఇస్తున్నానని కూల్చిన అన్ని దారి మైసమ్మ ఆలయాలను తిరిగి కట్టించాలని హెచ్చించారు. లేని పక్షంలో రోడ్డుకు అడ్డంగా ఉన్న మసీదులను కూడా కూల్చివేయాల్సిందేనని అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు అవ్వగానే వచ్చేది గోదావరిఖనికేనని.. అధికారుల సంగతి తేలుస్తానని వార్నింగ్ ఇచ్చారు. దారి మైసమ్మ ఆలయాలను కట్టించకపోతే.. తానే రోడ్డుకు అడ్డంగా ఉన్న మసీదులన్నింటినీ కూల్చివేయిస్తానని అన్నారు. జరిగిన ఘటనపై ఆయన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీహర్ష, రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీలకు ఫోన్ చేసి అధికారుల తీరుపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఎన్నికల సంఘాన్ని బీజేపీ ప్రభావితం చేస్తోంది టీపీసీసీ చీఫ్ తీవ్ర ఆరోపణలు

**న్యూస్ డెస్క్, 08 నవంబర్ (కెరటం న్యూస్):** ఎన్నికల సంఘాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభావితం చేస్తోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. శనివారం ఆయన ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్ తో కలసి గాంధీభవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఈసీని తమ గుప్పిట్లో పెట్టుకుని ఓట్ల ఎన్నికల్లో అవకతవకలకు బీజేపీ పాల్పడుతోందని అన్నారు. 'ఓట్ చోరీ' అవకతవకలపై రాహుల్ గాంధీ ఇప్పటికే ఆధారాలతో నిరూపించారని గుర్తు చేశారు. హర్యానా లో కాంగ్రెస్ గెలుస్తోందని ప్రజలకు భావించారని, అక్కడ ప్రజలకు అభిప్రాయలకు వ్యతిరేకంగా బీజేపీ అధికారంలోకి వచ్చిందని కామెంట్ చేశారు. ఆ రాష్ట్రంలో 25 లక్షల ఓట్లు ఉన్నాయని.. ఒకే మహిళ ఫొటోతో వంద ఓట్లు ఉండటం దారణమని అన్నారు. ఇక పక్క రాష్ట్రాల్లోని వ్యక్తులను సైతం హర్యానాలో చేర్చారని ఆరోపించారు. బిహార్‌లో తమకు బలం లేని చోట ఓట్లను బీజేపీ తొలగించిందని.. ఈసీ ని ఆధారాలతో సహా రాహుల్ గాంధీ ప్రశ్నిస్తే వారి నుంచి సమాధానం లేదని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.

# నవంబర్ చివరి వారంలో ఢిల్లీలో భారీ ర్యాలీ మీనాక్షి నటరాజన్

**న్యూస్ డెస్క్, 08 నవంబర్ (కెరటం న్యూస్):** స్వతంత్ర సంస్థలను కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని ఏఐసీసీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ విమర్శించారు. మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో జనాభిప్రాయం ప్రకారం ఫలితం లేదని ధ్వజమెత్తారు. ఇవాళ గాంధీ భవన్ లో తెలంగాణ కాంగ్రెస్ నేతలతో కలిసి మీడియాతో మాట్లాడిన మీనాక్షి నటరాజన్.. ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ అనేక విషయాలు బయటపెట్టారని బిహార్ లో కూడా ఓటు చోరీ జరుగుతోందని ఆరోపించారు. ఓటు చోరీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సంతకాల సేకరణ జరుగుతోందని ఈ ఎన్నికలు ముగిశాక లక్షలాది మంది ప్రజల వద్దకు వెళ్లి సంతకాల సేకరణ చేపడతామన్నారు. నవంబర్ ఆఖరి వారంలో సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న లక్షలాది మందితో కలిసి ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఖర్గే, రాహుల్ గాంధీ నేతృత్వంలో ర్యాలీ నిర్వహించబోతున్నట్లు వెల్లడించారు.

# ఉరేసుకుని పోలీస్ కానిస్టేబుల్ ఆత్మహత్య

**న్యూస్ డెస్క్, 08 నవంబర్ (కెరటం న్యూస్):** కానిస్టేబుల్ ఉరేసుకుని సూసైడ్ చేసుకున్న సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఉప్పల్ మల్లికార్జున నగర్ లో నివాసం ఉంటున్న శ్రీకాంత్(42) 2009 సంవత్సరంలో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు. ప్రస్తుతం ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. గత నెల 23 వ తారీకు నుంచి విధులకు హాజరు కావడం లేదు.

ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ నుంచి విధులకు హాజరు కావాలని శనివారం ఉదయం నోటీసులు రావడంతో రూమ్ లోకి వెళ్లి ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గతంలో ఆన్లైన్ బెట్టింగ్ లు ఆడి డబ్బులు పోగొట్టుకోవడం వలన ఆర్థిక ఇబ్బందులు అయినట్లు తెలుస్తుంది. డయల్ 100 ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ కేసు.. మరో కీలక మలుపు



**న్యూస్ డెస్క్, 08 నవంబర్ (కెరటం న్యూస్):** తిరుమల శ్రీవారి లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి సరఫరా చేసిన వ్యవహారంలో టీటీడీ అప్పటి చైర్మన్ సుబ్బారెడ్డి పాత్ర అనుమానాస్పదంగా ఉందని సీబీఐ ఆధ్వర్యంలోని సిట్ బృందం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కు తెలిపింది. ఈ నేపథ్యంలో లావాదేవీలపై అనుమానం ఉంటే బ్యాంక్ ఖాతాల వివరాలు కోరవచ్చని తెలిపింది సిట్ బృందం. ఈ కేసులో దర్యాప్తును కొలిక్కి తీసుకువచ్చేందుకే సుబ్బారెడ్డి వివరాలు కోరుతున్నామని సిట్ బృందం హైకోర్టుకు నివేదించింది. అయితే, తను, తన సతీమణి బ్యాంకు ఖాతాల వివరాలు కోరడాన్ని హైకోర్టులో టీటీడీ మాజీ చైర్మన్ సుబ్బారెడ్డి సవాల్ చేశారు. అయితే, ఈ విషయంపై కౌంటర్ దాఖలు చేసింది సిట్ బృందం. కొన్ని కంపెనీలు సరఫరా చేసిన నెయ్యిలో కల్తీ జరిగినట్లు తేలినప్పటికీ సుబ్బారెడ్డి ఆయా కంపెనీలపై చర్యలు తీసుకోలేదని పేర్కొంది సిట్ బృందం. అయినా కూడా టీటీడీకి కల్తీ నెయ్యి సరఫరా చేసేందుకు సుబ్బారెడ్డి ఆయా సంస్థలకు అనుమతి ఇచ్చారని పేర్కొంది. ఈ నేపథ్యంలో సుబ్బారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేయాలని కోరింది. ఈ కేసులో సుబ్బారెడ్డి లావాదేవీలనూ, అనుమానం వస్తే బ్యాంకు ఖాతాను కూడా పరిశీలించే అధికారం దర్యాప్తు అధికారికి ఉంటుందని సిట్ బృందం స్పష్టం చేసింది.

# రాష్ట్రంలో రూ.60,799 కోట్లతో రోడ్ల నిర్మాణం.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**న్యూస్ డెస్క్, 08 నవంబర్ (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో రూ.60,799 కోట్లతో రహదారుల నిర్మాణం చేపడుతున్నామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో రోడ్ల నిర్మాణాల్లో నిధుల విడుదలకు సహకరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనతో బహుళజాతి సంస్థలకు తెలంగాణ రాష్ట్రం సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారబోతోందని ఆయన వ్యాఖ్యానించారు. త్వరలోనే రూ.లక్షల కోట్ల పెట్టుబడులతో పాటు గ్రామీణ యువతకు సైతం ఉపాధి లభించబోతోందని అన్నారు. రూ.10,400 కోట్లతో హైదరాబాద్-విజయవాడ హైవేను ఎనిమిది లైన్లుగా విస్తరించబోతున్నామని తెలిపారు. రాష్ట్ర గతిని మార్చే రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణ పనులు రూ.36 వేల కోట్లతో చేపట్టబోతున్నాయని వివరించారు. ఇక రోడ్లు లేని గ్రామీణ ప్రాంతాల్లో కొత్త రోడ్ల నిర్మాణం, సింగిల్ రోడ్డు ఉన్న చోట డబుల్ రోడ్ల నిర్మాణం, హైవేల నిర్మాణానికి రూ.11,399 కోట్లతో మరికొద్ది రోజుల్లోనే టెండర్లు పిలవబోతున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా రూ.8 వేల కోట్లతో మన్ననూరు నుంచి శ్రీశైలం వరకు 52 కి.మీ. ఎలివేటెడ్ కారిడార్ పనులకు త్వరలోనే శ్రీకారం చుట్టబోతున్నామని అన్నారు. దేశానికే తలమానికంగా మారనున్న ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్ట్ వరకు గ్రీన్‌ఫీల్డ్ హైవేను రూ.20 వేల కోట్లతో నిర్మించనున్నట్టు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడించారు.

# రాష్ట్ర భవిష్యత్ కోసమే పోలవరం విస్తరణ.. మళ్లీ పాత పాట పాడిన ఏపీ సర్కారు

ఎగువ రాష్ట్రాలు కూడా ఇలాగే ప్రాజెక్టులను కడితే దిగువ రాష్ట్రాలకు చుక నీరు రాదని, ఈ అంశాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని వెల్లడించారు. పోలవరం ప్రాజెక్టు విస్తరణను, బనకచర్ల లింక్ పనులను చేపట్టకుండా ఏపీని నిలువరించాలని కోరారు. పోలవరం బ్యాక్‌వాటర్‌తో తెలంగాణలో తలెత్తే ముంపుపై జాయింట్ సర్వే చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించినా ఎలాంటి చర్యలూ చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, తెలంగాణ లేవనెత్తిన అభ్యంతరాలను ఏపీ మరోసారి వ్యతిరేకించింది. రాష్ట్ర భవిష్యత్ అవసరాల కోసమే పోలవరం ప్రాజెక్టును విస్తరిస్తున్నామని, అయినప్పటికీ వరద జలాలనే వాడుకుంటామని ఏపీ మరోసారి వాదించింది.

కేతిక అంశాలతో మాకు సంబంధం లేదు..

అనంతరం పీపీఏ సీఈవో అతుల్ జైన్ మాట్లాడుతూ.. తెలంగాణ అభ్యంతరాలతో తమకేమీ సంబంధం లేదన్నట్టుగా బదులిచ్చారు. కేంద్ర గెజిట్ ప్రకారం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, మెయింటెనెన్స్ మాత్రమే తాము చూస్తామని, ఫేజ్-1 పనులను డిసెంబర్ 2027 నాటికి పూర్తిచేస్తామని తెలిపారు. ప్రాజెక్టు సాంకేతిక అంశాలు తమ పరిధిలోకి రావని స్పష్టం చేశారు. ముంపును తేల్చేందుకు ఏపీ, తెలంగాణ, పీపీఏ అధికారులతో జాయింట్ కమిటీని ఏర్పాటు చేస్తామని, ఆ కమిటీ సమర్పించే నివేదికను పరిశీలించాక నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. సమావేశానికి తెలంగాణ ఈఎన్సీ జనరల్ అమ్జాద్ హుస్సేన్, ఇంటర్‌స్టేట్ వాటర్ రిసోర్సెస్ సీఈ ప్రసాద్, అధికారులు విజయ్ కుమార్, సుబ్రమణ్య ప్రసాద్‌తోపాటు ఏపీ ఈఎన్సీ, ఆర్అండ్ఆర్ కమిషనర్ హాజరయ్యారు. కేంద్ర జల్‌శక్తి శాఖ, సీడబ్ల్యూసీ అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు.

# మేడిగడ్డకు వెంటనే మరమ్మతులు చేయండి.. ఎల్అండ్‌టీకి ఇరిగేషన్ శాఖ అల్టిమేటం

బరాజ్ నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం, తగిన సమయంలో మరమ్మతులు చేపట్టకపోవడం, నిబంధనలను ఉల్లంఘించడం వల్లే బరాజ్ కుంగిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బరాజ్ డిజైన్, ఇతర సమస్యలను సాకుగా చూపుతూ మరమ్మతులు చేయకుండా తప్పించుకోవాలని చూస్తున్నదని పేర్కొన్నారు. మరమ్మతులకు సంబంధించి ఆమోదించిన డిజైన్ డ్రాయింగ్‌లు, పని పరిమాణం, వ్యయాలతో సహా నష్టాలను సరిగా అంచనా వేసేందుకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని ఎల్అండ్‌టీ కోరడాన్ని నీటిపారుదల శాఖ తప్పుబట్టింది. తక్షణమే మరమ్మతు పనులను చేపట్టాలని, సీడబ్ల్యూపీఆర్ఎస్ తదితర విభాగాలకు అవసరమైన సాయం అందించాలని, సామగ్రి, యంత్రాలను సమీకరించాలని అల్టిమేటం జారీ చేసింది. ఈ ఆదేశాలను పాటించకపోయినా, వారంలోగా సమాధానం ఇవ్వకున్నా కఠిన చర్యలు చేపడతామని, కంపెనీని బ్లాక్ లిస్ట్‌లో పెడతామని, రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం చర్యలు చేపడతామని హెచ్చరించింది. కాగా, ఇరిగేషన్ శాఖ గతంలోనూ ఇదే తరహా లేఖ రాసినప్పటికీ ఆ ఏజెన్సీ ఏ మాత్రం పట్టించుకో లేదని తెలుస్తున్నది.

# రోడ్డు పక్కన వేల సంఖ్యలో నాటు కోళ్లు

## అందిన కాడికి పట్టుకెళ్లిన జనాలు

హనుమకొండ జిల్లాలో శనివారం నాడు ఈ సంఘటన వెలుగు చూసింది. ఎలా వచ్చాయో.. ఎక్కడ నుంచి వచ్చాయో తెలియదు కానీ.. హైవే పక్కన వేల సంఖ్యలో నాటుకోళ్లు ప్రత్యక్షం అయ్యాయి. ఈ వార్త కాస్త క్షణాల వ్యవధిలోనే పరిసర గ్రామ ప్రాంతాల ప్రజలకు తెలిసిండ్టి. ఇంకేముందు సంచులు తీసుకుని మరి ఎగబడ్డారు. అందిన కాడికి కోళ్లను చేత పట్టుకుని అక్కడ నుంచి జంప్ అయ్యారు.

హనుమకొండలో ఎల్కతుర్తి- సిద్ధిపేట జాతీయ రహదారి పక్కన శనివారం ఉదయం వేల సంఖ్యలో నాటు కోళ్లు ప్రత్యక్షం అయ్యాయి. దారిన పోయే వారి ద్వారా పరిసర గ్రామాల ప్రజలకు ఈ వార్త తెలిసింది. దీంతో కోళ్లను దక్కించేందుకు జనం పరుగులు తీశారు. కొందరు ఒకటి, రెండు కోళ్లతో సరిపెట్టుకోగా.. చాలా మంది మాత్రం సంచులు తీసుకుని వచ్చి పదుల సంఖ్యలో కోళ్లను తీసుకుని అక్కడ నుంచి జంప్ అయ్యారు. అయితే గుర్తు తెలియని వ్యక్తులు ఇలా హైవే పక్కన వేల సంఖ్యలో నాటు కోళ్లను వదిలేసి వెళ్లారని అంటున్నారు.

సుమారు రెండు వేల నాటు కోళ్లను వదిలేసి వెళ్లారని స్థానికులు తెలిపారు. మరి ఇంత పెద్ద సంఖ్యలో నాటు కోళ్లను ఎందుకు ఇక్కడ వదిలేసి వెళ్లారు.. ఎవరు వదిలేసి వెళ్లారు.. వీటికేమైనా ఇన్ఫెక్షన్ సోకిందా.. అందుకే కోళ్ల ఫామ్ నిర్వాహకులు ఇలా కోళ్లను రోడ్డు పక్కన వదిలేసి వెళ్లారా.. వీటిని తింటే అనారోగ్యం పాలవుతామా అని కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తుండగా.. మరి కొందు మాత్రం.. మా ఇంట్లో ఈరోజు నాటు కోడి పండగ అని సంబరపడుతున్నారు.

# నాపై ప్రతిపక్షాల ఆరోపణలు పని చేయవు.. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్

**న్యూస్ డెస్క్, 08 నవంబర్ (కెరటం న్యూస్):** తనపై ప్రతిపక్షాలు చేసే ఆరోపణలు ఏమాత్రం పని చేయబోవని కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అన్నారు. ఇవాళ ఆయన జూబ్లీహిల్స్ నియోజవర్గ పరిధిలో పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల మీద తనకు పూర్తి నమ్మకం ఉందని, భారీ మెజారిటీతో గెలవబోతున్నామని అన్నారు. జనాలకు అన్ని విషయాలు తెలుసని.. ఎవరూ మోసపోయే పరిస్థితిలో లేరని తెలిపారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో ఓటర్లను చైతన్యవంతం చేస్తున్నామని, ఓటు ఎలా వేయాలో కేంద్ర ఎన్నికల సంఘం యాప్ ద్వారా ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈసారి పోలింగ్ 60 శాతం దాటే అవకాశం ఉందన్నారు. నియోజకవర్గంలో 4 లక్షల ఓటర్లు ఉన్నారని.. అందులో లక్ష మంది ఓటర్లు ఐడెంటిపై అవ్వట్లేదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారంలో పాల్గొంటున్నారని.. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపును ఎవరూ ఆపలేరని నవీన్ యాదవ్ అన్నారు.

# ప్రజల ఆస్తి ఎల్ఐసి

## ఎల్ ఐ సి కోసం ఏజెంట్లు సైనికుల్లా పని చేయాలి





**వనం నాగయ్య, కెరటం న్యూస్:** దేశ ప్రజల కష్టార్జితంతో నిర్మించబడిన సంస్థ ఎల్ఐసి అని, ఆ సంస్థ రక్షణ కోసం ఎల్ఐసి ఏజెంట్లు సైనికుల్లా పనిచేయాలని సిఐటియు జాతీయ కోశాధికారి కామ్రేడ్ ఎం సాయిబాబు పిలుపునిచ్చారు. ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి ఎఒఐ) సౌత్ సెంట్రల్ జోనల్ 6వ మహాసభలు శనివారం నాడు ఖమ్మం నగరంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు ప్రారంభమయ్యాయి. ఈ మహాసభను ప్రారంభించిన ముఖ్య అతిధైన సాయిబాబు మాట్లాడుతూ 1956 ముందు దేశంలోని ఉన్న రెండు వందలకు పైగా ప్రైవేట్ కంపెనీలు ప్రజల సొమ్మును దోచుకున్నాయన్నారు. ఆ దోపిడీని నివారించి ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలను రద్దుచేసి 1956లో ఎల్ఐసి ని ఏర్పాటు చేశారని అన్నారు. అప్పటినుండి ప్రజల మెప్పు పొంది 57 లక్షల కోట్ల ఆస్తులతో, 30 కోట్ల మంది పాలసీదారులతో ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఇన్సూరెన్స్ కంపెనీగా అవతరించిందన్నారు. 99.5% క్లెయిమ్ ల చెల్లింపు రికార్డుతో నమ్మకమైన ఇన్సూరెన్స్ కంపెనీగా ప్రజలకు సేవలు అందిస్తుంది అన్నారు. భారతదేశంలో నూతన ఆర్థిక విధానాలు ప్రారంభమైన తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ఇన్సూరెన్స్ కంపెనీలను రంగంలోకి తెచ్చి ఎల్ఐసి ని ప్రజలకు దూరం చేసే కుట్ర ప్రారంభించారని అన్నారు మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ఎల్ఐసి నే కాకుండా బ్యాంకులు, రైల్వేలు, బొగ్గు, రక్షణ, విద్యుత్తు మొదలైన అనేక రంగాల్లో కూడా ప్రైవేటు కంపెనీలను ప్రోత్సహించే చర్యలు వేగవంతం చేసిందన్నారు. ఈ చర్యలను అడ్డుకుని ఎల్ఐసి ని కాపాడేందుకు ఎల్ఐసి ఏజెంట్లు సైనికుల్లా పోరాడాలని, ఈ పోరాటంలో మిగతా ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు, కార్మికులను కూడా కలుపుకొని ఐక్య పోరాటాలు నిర్మించాలని సాయిబాబు పిలుపునిచ్చారు. ఎల్ఐసి అఖిలభారత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కామ్రేడ్ సురజిత్ కుమార్ బోస్, కామ్రేడ్ పి.జి.దిలీప్ మాట్లాడుతూ ఎల్ఐసిని ఐపీఓలో లిస్టింగ్ చేసిన తర్వాత ఎల్ఐసి అభివృద్ధిలో మూల స్తంభం గా ఉన్న ఎల్ఐసి ఏజెంట్లకు నష్టం కలిగించే అనేక ప్రతిపాదనను ముందుకు వచ్చాయన్నారు. గత సంవత్సరం ఏడు శాతం కమిషన్ తగ్గించడం ఇందులో భాగమేలు అన్నారు. అది సరిపోదన్నట్లు రాబోయే కాలంలో కమిషన్ తగ్గించడంతోపాటు ఇతర సౌకర్యాలకు కోత పెట్టాలని కేంద్ర ప్రభుత్వం, ఐఆర్డిఏఐ రెండూ కలసి ఎల్ఐసి యాజమాన్యంపై ఒత్తిడి తెస్తున్నాయని విమర్శించారు. ఈ చర్యలను





తమ యూనియన్ వ్యతిరేకిస్తుందని, వీటికి వ్యతిరేకంగా ఎల్ఐసి రక్షణ, ఏజెంట్లు హక్కుల సాధన కోసం భవిష్యత్తులో ఎల్ఐసి ఉద్యోగ సంఘాలు, ఎల్ఐసి లోని ఇతర ఏజెంట్ సంఘాలను కలుపుకుని ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని ఈ పోరాటాలలో ఏజెంట్లు అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మహాసభ ప్రారంభ సూచికంగా యూనియన్ జెండాను ఎల్ఐసి ఎఒఐ జోనల్ అధ్యక్షులు ఎల్ మంజునాధ్ ఆవిష్కరించారు. మహాసభను ఉద్దేశించి నగరంలోని ప్రముఖ వైద్యులు, మహాసభల ఆహ్వాన సంఘం చైర్మన్ అయిన డాక్టర్ సి.బారవి, యూనియన్ జోనల్ ప్రధాన కార్యదర్శి పిఎల్ నరసింహారావు, ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జోనల్ అధ్యక్షులు జి తిరుపతయ్య, ఖమ్మం ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ బాలాజీ నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తాళ్లూరు శ్రీనివాసరావు తన్నీరు కుమార్ ఖమ్మం బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు పి ప్రసాద్ టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## నవంబరు 30న జేఏసీ ఆవిర్భావ సదస్సు జయప్రదం చేయండి

ఖమ్మం టౌన్, 08 నవంబర్ (కెరటం న్యూస్): ఖానాపురం హవేలీ బహుజన జెఏసి నాయకులు ములకలపల్లి సంగమేశ్వర రావు అధ్యక్షతన పూలే అంబేద్కర్ అధ్యయన వేదికలో నవంబర్ 30న బీసీ ఎస్సీ ఎస్టీ ఆవిర్భావ సదస్సు జయప్రదం కోరుతూ సన్నాక సమావేశం నిర్వహించటం జరిగినది . ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బీసీ , ఎస్సీ , ఎస్టీ జేఏసీ రాష్ట్ర నాయకులు సుంకర శీను మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ సాధించేందుకు ఎస్సీ ఎస్టీ బీసీలు ఐక్యమై రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు మెడలొంచి సాధించుకోవాల్సిన అవశ్యత ఏర్పడిందని అందుకోసం బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆవిర్భావం డాక్టర్ విశారదన్ నేతృత్వంలో ఖమ్మం లో నవంబరు 30న ఎంబి గార్డెన్లో ఆవిష్కరించుకోవడం తద్వారా బహుజన రాజ్యాధికార లక్ష్యంతో దళిత బహుజన కులాలను ఐక్యం చేసేందుకు ఈ జెసి పని చేస్తుందని అన్నారు . మరో ఒక్క మాజీ మార్కెట్ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ మాట్లాడుతూ ఎక్కడ లేని కుల వ్యవస్థ ఖమ్మంలో పాతికపోయిందని ఇంతటి దుర్మార్గమైన కులాన్ని కులదోయాలంటే దళిత బహుజనులు ఐక్యమై ఒక జేఏసీగా ఏర్పడాలని అందుకోసం జరిగే ఈ జేఏసీ ని ప్రజలందరూ స్వాగతించి జయప్రదం చేయాలని సూచించారు . తెలంగాణ ముదిరాజ మహాసభ జిల్లా అధ్యక్షులు రావూల హనుమంతరావు మాట్లాడుతూ ఖమ్మం గడ్డపై విశారదన్ నేతృత్వంలో ఈ జెఏసి ఏర్పాటు జరగటం దళిత బహుజన కులాల్లో ఓ వెలుగును నింపుతుందని అన్నారు . పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పొడకండి రాంబాబు మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఖమ్మంలో నవంబర్ 30న ఆవిర్భావం జరగటం ఖమ్మం జిల్లాలో 100 సంవత్సరాలుగా రాజ్యానికి దూరంగా ఉన్న దళిత బహుజన కులాలను రాజ్యాధికారం స్వాదీనా పంచుకోవటమే . అత్యంత జ్ఞానముతో జేఏసీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఆవిర్భావ సదస్సులు వేలాది మందితో కొనసాగుతుంది అంతటి చైతన్యంతో వేలాది మందితో ఈ సదస్సు నిర్వహించేందుకు దళిత బహుజన కులాలు హాజరై పాల్గొనాలని సూచించారు . ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వరరావు , ముదిరాజ్ రాష్ట్ర నాయకులు లింగనబోయిన లక్ష్మణ్ , బహుజన నాయకులు మేకల సుగుణ రావు , సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షులు స్వర్ణకుమార్ , బహుజన నాయకులు గురుమూర్తి , ధర్మ సమాజ నాయకులు శివన్ మహారాజ్ , అనిల్ , టీవీ రాజు , బహుజన కుల సంఘాలు బహుజన మేధావర్గం తదితరులు పాల్గొన్నారు .



## ఘనంగా విద్యాప్రధాత గుండాల కృష్ణ జన్మదిన వేడుకలు

### విద్యార్థుల సమక్షంలో యస్.బి.ఐ.టి, ఆర్.జె.సి. విద్యా సంస్థల అధినేత సంబురాలు



వనం నాగయ్య, కెరటం న్యూస్: అక్షరానికి అక్షర రూపం ఇచ్చిన ప్రముఖ విద్యావేత్త గుండాల కృష్ణ జన్మదిన వేడుకలు శనివారం యస్.బి.ఐ.టి కళాశాల ప్రాంగణంలో విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఖమ్మంలో విద్యాసంస్థలను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన ఇంజనీరింగ్ విద్యను దగ్గర చేసి ఎందరి జీవితాలనో తీర్చి దిద్దారని కార్యక్రమంలో పాల్గొన్న అతిధులు, అధ్యాపకులు కొనియాడారు. కేవలం విద్య మాత్రమే సామాన్యుల జీవితాలను మార్చగలదని నమ్మి ఒక సాధారణ అధ్యాపకునిగా తన ప్రస్థానాన్ని ఆరంభించి ఎన్నో అవరోధాలను, ఇబ్బందులను అధిగమించి జూనియర్, డిగ్రీ కళాశాలలను స్థాపించడం జరిగిందని కృష్ణ తెలిపారు. వ్యవస్థాపక భాగస్వామిగా స్వర్ణభారతి ఇంజనీరింగ్ కళాశాలను 2003 సంవత్సరంలో ఆరంభించినపుడు భారత స్వర్ణోత్సవాల సందర్భంగా కళాశాల పేరు స్వర్ణభారతి ఇంజనీరింగ్ కళాశాలగా నామకరణం చేయడం జరిగిందని, 2019లో యస్.బి.ఐ.టి, చైర్మన్ గా పూర్తి భాధ్యతలు చేపట్టిన తరువాత, ప్రణాళిక బద్ధమైన కార్యాచరణతో 100 శాతం అడ్మిషన్స్ సాధించడమే కాకుండా ప్రతిష్టాత్మక యు.జి.సి. అటానమస్ తో పాటు న్యాక్ ఏం గ్రేడ్ సాధించి ఖమ్మం జిల్లాకే తలమానికంగా చేసారని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా విద్యాసంస్థలను ఏర్పాటు చేసారని కృష్ణ ఈ సందర్భంగా తెలిపారు. తన నమ్మకాన్ని ఏమాత్రం ఒమ్ము చేయకుండా తమ విద్యార్థులు వివిధ శాఖలలో, హోదాలలో స్థిరపడటం తనకు ఆనందాన్ని ఇస్తుందని వారు తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు ప్రయోజకులై ఉన్నత స్థాయిలో ఎదిగిన ప్రతి రోజు తనకొక వేడుకేనని కృష్ణ అభిప్రాయపడ్డారు.

కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ నేర్పించిన క్రమశిక్షణ మన భవిష్యత్తుకు ఒక దిక్సుచిలా ఉపయోగపడుతుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.. జి. ధాత్రి తెలిపారు. క్రమశిక్షణ కలిగిన జీవితమే విలువైన జీవితమని వారు అభిప్రాయ పడ్డారు. కళాశాల ప్రిన్సిపల్ డా.. జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యను వ్యాపారంలా కాకుండా ఒక తపస్సు లా నిర్వహిస్తున్న కృష్ణను అందరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కష్టపడ్డ వారికి విజయం చేరువవుతుందనటానికి చైర్మన్ కృష్ణ ఒక ఉదాహరణ అని వారు తెలిపారు.

ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, హెచ్.ఒ.డి.లు, డైరెక్టర్ల సమక్షంలో గుండాల కృష్ణ కేక్ కట్ చేసి తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా.. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా.. జె. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక వందేమాతరం గీతాలాపన లో పాల్గొన్న సెయింట్ థెరిసా హై స్కూల్



చింతకాని, 08 నవంబర్ (కెరటం న్యూస్): శుక్రవారం వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో స్కూల్ లో నిర్వహించిన సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో సెయింట్ థెరిసా హై స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్. సంతోష్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయులకు స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తయ్యాయని తెలిపారు. వందేమాతరం గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండి, భారతదేశం ఒకటే అని గర్వంగా చెబుతుందని అన్నారు. ఈ గీతం మన దేశ ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ ఈ భావనను మనసులో నిలుపుకోవాలని, వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్నట్లు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## పోష్ చట్టం, ఫోస్కో చట్టాలపై అవగాహన ఉండాలి

### సెయింట్ థెరిసా స్కూల్ మేనేజ్మెంట్



**చింతకాని, 08 నవంబర్ (కెరటం న్యూస్):** గురువారం చింతకాని మండలంలోని రామకృష్ణాపురం సెయింట్ థెరిసా హై స్కూల్ లో పోష్ చట్టం-2013, ఫోస్కో చట్టం-2012 చట్టాలపై అవగాహన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ స్టీఫెన్ మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులు పోష్ చట్టం 2013, ఫోస్కో చట్టం 2012 చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలకు వచ్చేటపుడు, తిరిగి ఇంటికి వెళ్ళే సమయాలలో, ఇంటివద్ద కొందరు మనకు దగ్గరి బంధువులైన సరే నమ్మే రోజులు కావని, బహుమతులు ఆశ చూపించడం లాంటివి చేస్తారని మీద చేతులు వేసి అసభ్యకరంగా చేస్తూ ఉన్నట్లయితే మీరు భయపడకుండా వెంటనే మీ తల్లిదండ్రులకు తెలియచేయాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులను దృష్టిలోపెట్టుకొని పోష్ చట్టం' రూపొందించబడిందని, పిల్లలు లైంగిక వేధింపులకు గురి కాకుండా రక్షించేందుకు 'పోస్కో చట్టం' రూపొందించా రని, దీని క్రింద పిల్లలపై లైంగిక వేధింపులు, దాడి, పోర్నోగ్రఫీ వంటి నేరాలకు కఠిన శిక్షలు ఉండడం, బాధిత పిల్లలకు వైద్య, మానసిక, విద్యా సహాయం అందించే బాధ్యత ప్రభుత్వానికి ఉందని తెలిపారు. ఈ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్. జోషీ, కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న మాజీ ఎంపీటీసి

### ఓర్స్ వీరభద్రం కు పలువురి ప్రశంశలు

చింతకాని, 08 నవంబర్ (కెరటం న్యూస్): గాంధీనగర్ గ్రామంలో వీధులన్నీ డోజర్ ట్రాక్టర్ తో పరిశుభ్రత లో భాగంగా శుభ్రం చేసే కార్యక్రమం గాంధీనగర్ గ్రామంలో వీధులన్నీ పిచ్చి మొక్కలతో చెట్లతో బాగా పెరిగిపోయి రోడ్లు కనపడకుండా ఉన్నాయి గ్రామస్తులందరూ బాగా రోగాల బారిన ప డుతున్నారు అని కాంగ్రెస్ పార్టీ తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ తరఫున చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు ఓర్సు వీరభద్రం ఆధ్వర్యంలో శనివారం వీధుల వెంబడి చెత్త శు భ్రం చేసే కార్యక్రమం మొదలుపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగూరి రమేష్ మాజీ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సీనియర్ నాయకులు పెనుగొండ వెంకన్న ఎస్.కె మదర్ సాహెబ్ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు కిసాన్ సెల్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నకులూరి సోందు గాంధీనగర్ ప్రైమరీ స్కూల్ మాజీ ఎస్ఎంసి చైర్మన్ గోగుల శ్రీను రామ్మూర్తి చారి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకారపు వెంకటేశ్వరరావు షేక్ ఖాసీం సాహెబ్ గ్రామ నాయకులు పాల్గొన్నారు



